సమావేశంలో మాట్లాడుతున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

సీఎం కేసీఆర్ కృషితోనే తెలంగాణ అభివృద్ధి

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 13 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం చేకూరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలే ఎక్కువని, సీఎం కావాల్సిన అర్హత ఎవ్వరికి లేదని వివరించారు. ముఖ్యమంత్రి అవుతామని చెప్పుకునే 20 మంది నాయకుల్లో 10 నుంచి 15 మంది ఓడిపోతున్నారని, వారికే గ్యారెంటీ లేదని, 6 గ్యారెంటీలకు ఎవరు దిక్కని ఎద్దేవా చేశారు. భువనగిరి ఎమ్మెల్యే గా పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్ : గూడూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బీబీనగర్, నవంబర్ 13 : మండలంలోని గూడూరులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోనుగంటి నర్సింహాచారి, నాయకులు రాజశేఖర్‌గౌడ్, జనార్దన్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 6 వార్డు పద్మానగర్‌కాలనీలో బీఆర్ఎస్ యూత్ విభాగం, 8వ వార్డు రాజీవ్‌నగర్‌లో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్, నాయకులు వేముల సుమన్, కొమ్ము శ్యాము, చేనేత కార్మిక సంఘం నాయకులు కట్కం శ్యాంసుందర్, భారత గిరి, భోగ హరి, బోడ దయానంద్, ప్రవీణ్, రమేశ్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఎండీ కాజం అహ్మద్, 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ అఫ్జల్, నాయకులు నిక్కత్ ఇక్బాల్ ఎండీ నయీమ్, ఎండీ మజహర్ బబ్లు, ఎండీ ముజీబ్, ఎండీ అమిర్ అలీ, ఎండీ రహీం, ఎండీ రహేమాన్, ఎండీ జలీల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పద్మానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

భువనగిరి అర్బన్ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

● 24 గంటల ఉచిత కరెంట్ కావాలా.. 3 గంటల కరెంట్ చాలా..!
● విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలి
● బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు బంగారు భవిష్యత్
● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
● వలిగొండ మండలంలో ఎన్నికల ప్రచారం

భువనగిరి కలెక్టరేట్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

వలిగొండ, నవంబర్ 13 : సబ్బండ వర్గాల బంగారు భవిష్యత్ కోసం కారు గుర్తుకు ఓటు చేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాల్వ, నెమిలకాల్వ, గొల్నెపల్లి, నాగారం, లింగరాజుపల్లిలో, సోమవారం మండలంలోని లోతుకుంట, నర్సయ్యగూడెం, అరూరు, గుర్నాథ్‌పల్లి, వెంకటాపురం, వేములకొండ, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోతే గోసపడతారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎంతగోస పడ్డామో రైతులందరికీ తెలుసునని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతు బంధు కింద పెట్టుబడి సహాయం అందజేస్తూ అండగా నిలిచారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అందించే 24 గంటల ఉచిత కరెంట్ కావాలా.. కాంగ్రెస్ అందించే 3 గంటల కరెంట్ కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో రైతుల పండించిన పంటకు దళారులు ధర నిర్ణయించే దుస్థితి ఉండేదని, బీఆర్ఎస్ పాలనలో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు అభివృద్ధికి చిరునామాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే సీఎం పదవి కోసం 10 మంది పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పదవి చేపట్టి రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, వలిగొండ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, కీసరి రాంరెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్లంకి స్వామి, కునపురి కవిత, వల్లమాల కృష్ణ, కొమిరెల్లి సంజీవరెడ్డి, వంగాల వెంకన్న, గూడూరు శివశాంత్‌రెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి, కేసురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, కాసుల కృష్ణగౌడ్, నారి మల్లేశం, కందారపు సురేశ్, చెరుకు శివయ్య, డేగల పాండరి, కీసర్ల సత్తిరెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, సామ రాంరెడ్డి, వెంకట్ రాంరెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, శంకర్, నర్సింహ, నాగరాజు, వెంకటేశం, నరేశ్ పాల్గొన్నారు

అరూరులో ఎన్నికల ప్రచారంలో డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్‌లో చేరికలు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 13 : మండలంలోని ఎర్రంబల్లి, అనాజీపురం, చీమలకొండూరుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేశ్, జక్క రాఘవేందర్‌రెడ్డి, గోద శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, పుట్ట వీరేశ్‌యాదవ్, కేతావత్ మహేందర్‌నాయక్, గాదె ఆంజనేయులు, చీర్ల ఐలయ్య, విశ్వజిత్ ఠాకూర్‌సింగ్, నరసింహారెడ్డి, అశోక్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడికి పూజలు

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఉత్సవ కమిటి సభ్యులు అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు అమరేందర్, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గంలో 4 నామినేషన్ల తిరస్కరణ

భువనగిరి అర్బన్, నవంబర్ 13 : భువనగిరి నియోజకవర్గం నుంచి 29 మంది అభ్యర్థులు 44 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సోమవారం నామినేషన్ల పరిశీలన నిర్వహించారు. ఇందులో సరైన పత్రాలు సమర్పించని కారణంగా బీఎస్‌పీ పార్టీకి చెందిన అభ్యర్థి ఉప్పల జహంగీర్, తెలంగాణ రిపబ్లికన్ పార్టీకి చెందిన కందాడి మణిపాల్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు ఎన్.కిరణ్‌కుమార్, బండారు లింగంగౌడ్ నామినేషన్లు తిరస్కరించినట్లు భువనగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమరేందర్ తెలిపారు.

నేడు ముస్లిం మైనార్టీ నాయకుల సమావేశం

భువనగిరి అర్బన్, నవంబర్ 13 : భువనగిరి పట్టణంలోని ఏఆర్ గార్డెన్స్‌లో మంగళవారం బీఆర్ఎస్ ముస్లిం మైనార్టీ ఎన్నికల సమావేశం నిర్వహించనున్నట్లు మైనార్టీ సంఘం పట్టణాధ్యక్షుడు ఎండీ కాజం అహ్మద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరవుతారని, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘం నాయకులు పాల్గొనాలని తెలిపారు.

కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గోలి పింగళ్‌రెడ్డి

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 13 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నీలతండాకు చెందిన 40 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, భానోతు కవి, పాండు, ధరావత్ బిక్కు పాల్గొన్నారు.